ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

సంక్షిప్తి

పురపాలక పరిపాలన & పట్టణాభివృద్ధి శాఖ – రాష్ట్ర జంతు జనన నియంత్రణ అమలు & పర్యవేక్షణ కమిటీ – రాష్ట్ర వ్యాప్తంగా కుక్కల నియంత్రణ కార్యక్రమం ప్రణాళిక మరియు నిర్వహణ కోసం స్థానిక జంతు జనన నియంత్రణ పర్యవేక్షణ కమిటీల (పట్టణ & గ్రామీణ) ఏర్పాటు – సవరించిన ఉత్తర్వులు – జారీచేయడమైంది.

పురపాలక పరిపాలన & పట్టణాభివృద్ధి (కె) శాఖ

జి.ఓ.ఆర్.టి.నెం. 398 **తేదీ: 06-05-2025**

ఈ క్రింది వాటిని చదవండి:

1. **పురపాలక పరిపాలన & పట్టణాభివృద్ధి (కె) శాఖ, జి.ఓ.ఆర్.టి.నెం.97, తేదీ:12.02.2025.**
2. **పురపాలక పరిపాలన & పట్టణాభివృద్ధి (కె) శాఖ, జి.ఓ.ఆర్.టి.నెం.115, తేదీ:18.02.2025.**
3. **డబ్ల్యు.పి.(పిల్) నెం.81/2024లో గౌరవనీయ డివిజన్ బెంచ్ (మొదటి కోర్టు) వారి ఉత్తర్వులు, తేదీ:19.02.2025.**
4. **05.05.2025న జరిగిన 3వ రాష్ట్ర జంతు జనన నియంత్రణ అమలు & పర్యవేక్షణ కమిటీ సమావేశపు మినిట్స్.**

ఉత్తర్వు:

పైన పేర్కొన్న 3 వ నిర్దేశంలోని గౌరవ ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం వారి ఆదేశాలను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి, పురపాలక పరిపాలన & పట్టణాభివృద్ధి శాఖ, ఆంధ్రప్రదేశ్ సచివాలయం వారి అధ్యక్షతన 05.05.2025న మధ్యాహ్నం 03:00 గంటలకు వర్చువల్ విధానంలో 3వ రాష్ట్ర స్థాయి జంతు జనన

నియంత్రణ అమలు మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది. ఆ సమావేశంలో, రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థలు (ULBs) మరియు అన్ని గ్రామ పంచాయతీలలో క్లస్టర్ లేదా సమూహంగా ఉన్న స్థానిక జంతు జనన నియంత్రణ పర్యవేక్షణ కమిటీలలో సదరు అధికారుల హోదాలను చేర్చుతూ, పురపాలక పరిపాలన & పట్టణాభివృద్ధి (కె) శాఖ, జి.ఓ.ఆర్.టి.నెం.115, తేదీ:18.02.2025కు ఈ క్రింది పాక్షిక సవరణలు జారీ చేయాలని కమిటీ నిర్ణయించింది:-

I. జంతు జనన నియంత్రణ నియమావళి, 2023, లోని 3 వ విభాగము షెడ్యూల్ II ప్రకారం అన్ని పురపాలక సంఘాలు మరియు కార్పొరేషన్లలో ఈ క్రింది సభ్యులతో కూడిన స్థానిక జంతు జనన నియంత్రణ పర్యవేక్షణ కమిటీలు:

1	మునిసిపల్ కమీషనర్ లేదా స్థానిక సంస్థ యొక్క కార్యనిర్వహణాధికారి.	ఎక్స్-అఫీషియో చైర్మన్
2	స్థానిక సంస్థ పరిధిలోని ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ నుండి వైద్య అధికారి.	సభ్యులు
3	స్థానిక సంస్థ పరిధిలోని పశుసంవర్ధక శాఖ నుండి సహాయ సంచాలకులు.	సభ్యులు
4	స్థానిక సంస్థ పరిధిలోని పశుసంవర్ధక శాఖ నుండి వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్.	సభ్యులు
5	జిల్లా జంతు హింస నివారణ సొసైటీ ప్రతినిధి.	సభ్యులు

II. అన్ని గ్రామ పంచాయతీలలో క్లస్టర్ లేదా సమూహంగా స్థానిక జంతు జనన నియంత్రణ పర్యవేక్షణ కమిటీలు:

1	క్లస్టర్ యొక్క గ్రామ కార్యదర్శి	సభ్య కన్వీనర్
2	క్లస్టర్ పరిధిలోని వైద్య అధికారి	సభ్యులు
3	క్లస్టర్ పరిధిలోని వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్	సభ్యులు
4	జిల్లా జంతు హింస నివారణ సొసైటీ ప్రతినిధి.	సభ్యులు

2. జంతు జనన నియంత్రణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి, వీధి జంతువుల జనాభాను నియంత్రించడానికి, రేబిస్ నిర్మూలనకు మరియు మానవ-జంతు ఘర్షణను తగ్గించడానికి పైన ఉదహరించిన 2వ నిర్దేశములో జారీ చేయబడిన స్థానిక జంతు జనన నియంత్రణ పర్యవేక్షణ కమిటీల (పట్టణ & గ్రామీణ) విధులు యథాతథంగా ఉంటాయి.

3. పశుసంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి & మత్స్య (AH, DD&F) శాఖ, ఆంధ్రప్రదేశ్ సచివాలయం, వెలగపూడి ఈ విషయంలో తదుపరి అవసరమైన చర్యలు తీసుకోవాలి.

(ఆంధ్రప్రదేశ్ గవర్నర్ గారి ఉత్తర్వు మేరకు మరియు వారి పేరిట)

ఎస్ సురేష్ కుమార్

ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి

ఈ క్రింది వారికి:

పశుసంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి & మత్స్య (AH, DD&F) శాఖ,

ఆంధ్రప్రదేశ్ సచివాలయం, వెలగపూడి.

కమిటీ సభ్యులందరికీ పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి & మత్స్య శాఖ

ఆంధ్రప్రదేశ్ సచివాలయం, వెలగపూడి ద్వారా,

ఈ క్రింది వారికి ప్రతులు :

కమీషనర్ & డైరెక్టర్, పురపాలక పరిపాలన, ఆంధ్రప్రదేశ్.

డైరెక్టర్, పశుసంవర్ధక శాఖ, విజయవాడ.

గౌరవనీయ మంత్రి (పురపాలక పరిపాలన & పట్టణాభివృద్ధి) గారి ఓఎస్‌డి.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారి పిఎస్/ఓఎస్‌డి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.

ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి గారి పిఎస్, పురపాలక పరిపాలన & పట్టణాభివృద్ధి శాఖ.

ఎస్ఎఫ్/ఎస్‌సి

//ఉత్తర్వు మేరకు పంపడమయింది//

సం/-

విభాగాధికారి